విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, నవంబర్ 2024

రక్త సంబంధీకులే మోసం చేశారు

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: ఆస్తి విషయంలో రక్త సంబంధీకులే తమను మోసం చేశారని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శాంతి స్వరూప్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. తన ప్రమేయం లేకుండా తన బంధువులు ఫోర్జరీ సంతకాలతో తన ఆస్తిని కాజేశారని ఆరోపించారు. అదేవిధంగా తన తండ్రిని దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వీలునామాలో తన తండ్రిని బెదిరించి సంతకాలు చేయించారని ఆరోపించారు. తనకు తగిన న్యాయం చేయాలని కోరారు.

ఆర్టీసీ కడప జోన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర -అనంతపురం రూరల్ : ఆర్టీసీ కడప జోన్ చైర్మన్‌గా నియమితులైన పూల నాగరాజును తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ నాయకులు వద్దే సిమెంట్ పోలన్న, పుట్టపర్తి వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు జెరిపిటి కృష్ణమూర్తి, ముదిగుబ్బ మండల టీడీపీ మాజీ కన్వీనర్ రమేష్ బాబు, వద్దే పుల్లన్న తదితరులు పూల నాగరాజును శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అందరికీ న్యాయం చేస్తుందని, త్వరలోనే మిగతా పదవులు కూడా అందజేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు

అపార్ జనరేషన్ సకాలంలో జరగకపోతే కఠిన చర్యలు

కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో అపార్ జనరేషన్ సకాలంలో పూర్తిగా జరగకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్.వి, పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం పాఠశాల విద్యా శాఖపై విద్యా, అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యుడైస్ 2024-25 కింద జిల్లాలో మొత్తం 3,70,767 మంది విద్యార్థులు ఉండగా, ఇప్పటివరకు 2,17,892 మంది విద్యార్థుల అపార్ జనరేషన్ పూర్తిచేసి 58,77 శాతం మాత్రమే పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 1,52,875 మంది విద్యార్థులకు అపార్ జనరేషన్ పూర్తి చేయాల్సి ఉందన్నారు. అపార్ జనరేషన్‌లో వెనుకబడి ఉండడం తగదని, సీరియస్‌గా ఈ ప్రక్రియను చేపట్టా లన్నారు. ప్రతి ఒక్క పాఠశాలకు డిజిటల్ అసిస్టెంట్‌ను కేటాయించాలని, వారికి అపార్ జనరేషన్ పనిని అప్పగించాలని డిపిఓని ఆదేశించారు. ఆధార్ నోడల్ అధికారి, డిపిఓలు జాయింట్‌గా డిజిటల్ అసిస్టెంట్లకు ఏం చేయలేనిది చెప్పాలన్నారు. ప్రతి మండలాన్ని రెండుగా విభజించి ఇద్దరు ఎంఈఓలకు సగం చొప్పున పాఠశాలలను కేటాయిస్తూ సర్క్యులర్ ఇవ్వాలన్నారు. జిల్లాలో 174 ఆధార్ కిట్లు ఉండగా, 64 మరమ్మతులు చేయాల్సి ఉండడంతో మిగిలిన 110 ఆధార్ కిట్లు సచివాలయాలు, మీసేవ, పాస్పోర్ట్ కార్యాలయాల్లో ఉండగా, వాటికి రెండు షిఫ్టుల వారిగా సిబ్బందిని నియమించి అపార్ జనరేషన్ వేగంగా చేయించాలన్నారు. 110 ఆధార్ సెంటర్లకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని, వాటి గురించి ప్రచారం నిర్వహించి అపార్ జనరేషన్ వేగవంతంగా జరిగేలా ఆధార్ నోడల్ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు 10,000 అపార్ జనరేషన్ చేపట్టాలన్నారు.ప్రతి పాఠశాల లోనూ ప్రొఫైల్ అప్డేషన్‌కి ఒకటి, అపార్ ఐడి జనరేషన్‌కి ఒక టీంలను, ప్రతి పాఠశాలలోనూ మూడు బృందా లను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. వెనుకబడిన మండలాలు అపార్ జనరేషన్‌లో పురోగతి చూపించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఈఓ ప్రసాద్‌బాబు, డిపిఓ నాగరాజు నాయుడు, సోషల్ వెల్ఫేర్ జెడి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడిఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు పాల్గొన్నారు

ప్రభుత్వమిచ్చిన హామీలను అమలు చేయాలి

సిపిఐ మండల కార్యదర్శి డి.పెద్దయ్య



విశాలాంధ్ర-శింగనమల (పుట్లూరు): సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల, పిలుపుమేరకు పుట్లూరు మండలం చింతకుంట గ్రామ సిపిఐ శాఖ సమావేశం మంగళవారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ డి.పెద్దయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు పట్టణాల్లో సెంటు, పల్లెల్లో ఒకటిన్నర సెంటు, ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి ఇంటి పట్టాలిచ్చినప్పటికి ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ప్రకటించడంతో ఆ డబ్బులు పునాదులకే సరి పోకపోవడంతో చాలామంది ఇంటిని నిర్మించుకోలేక పోయారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పేదలకి గ్రామాల్లో 3, సెంట్లు, పట్టణాలలో 2, సెంట్లు చొప్పున ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పారని, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర, తదితర సామగ్రి ధరలు పెరిగిన రీత్యా గృహ నిర్మాణానికి రూ.5 లక్షల మించి మంజూరు చేయాలని కోరారు. సిమెంటు, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన లే-అవుట్లను మార్పు చేసి పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో2, సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించి మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. 18న వ్యక్తిగత అర్జీల సమర్పణ గ్రామ సచివాలయాల వద్ద ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజవర్గ అధ్యక్షులు పెద్దిరాజు, డిహెచ్పిఎస్ మండల అధ్యక్షులు, పెద్దన్న, తక్కల్లపల్లి శాఖ కార్యదర్శి బాలు, చిన్నా నాగన్న, చిన్న కుల్లాయప్ప, శంకర, తదితరులు పాల్గొన్నారు.

ఆపార్ ఇబ్బందులు తొలగించండి

విశాలాంధ్ర-ఉరవకొండ : విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న అపార్ ఇబ్బందులను తొలగించి పరిష్కారం చూపాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు కోరారు. మంగళవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆపార్ సమస్యపై ఉరవకొండ తాసిల్దార్ మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధార్ టిసిలో ఉన్న తప్పిదాలను మార్చడానికి విద్యార్థుల పేర్లు మార్పు చేయడానికి, పుట్టినరోజు తేదీలను మార్పు చేయడానికి అనంతపురం, గుంతకల్లు, విజయవాడ, హైదరాబాదుకు వెళ్లాలని ఆధార్ సెంటర్ నిర్వాహకులు సూచిస్తున్నారని, దీంతో ఏమి చేయాలో దిక్కు తోచక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉరవకొండలోని ఆధార్ సెంటర్లో డేట్ అఫ్ బర్త్, నేమ్ కరెక్షన్స్ చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి సాకే. సురేంద్ర, రాము, ఎమ్మెస్ఎఫ్ నాయకులు నాగరాజు, వేణు, అశోక్, జీవీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే.పురుషోత్తం పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర-ఆత్మకూరు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు హేమలత, డిఎల్ డివో లలిత బాయి ఎంపీడీవో లక్ష్మీనరసింహ హాజరయ్యారు. ప్రజలను మహిళా సంఘాలను ఎస్సీ, ఎస్టీ బీసీ అన్ని వర్గాల వారిని భాగస్వాములుగా చేసుకొని జిపిడిపీలను తయారు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మహబూబ్ బాషా మల్లేష్, ప్రభాకర్, మానస. పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల వీవోలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి రాష్ట్రానికి దిక్సూచి

విశాలాంధ్ర-రాప్తాడు : గ్రామాలు సంపూర్ణ అభివృద్ధి సాధించి రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచి కావాలని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచులకు ఎంపీటీసీలకు, పంచాయతీ కార్యదర్శులకు, వీఓ లీడర్లకు, డిజిటల్ అసిస్టెంట్లకు మంగళవారం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద 2025-26 గ్రామ, పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం, జనరల్, జలజీవన్ మిషన్, ఎస్‌డీఎం నిధులతో గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. దేనికి ఏ నిధులు ఖర్చుపెడుతున్నారో పనుల వివరాలు, బిల్లుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో, రికార్డుల్లో పక్కాగా పొందుపరచాలన్నారు. సీఐ శ్రీహర్ష, ఈఓఆర్డీ ఆనంద్ ప్రసాద్ పీఆర్ జేఈ కిషోర్, వెలుగు ఏపీఎం సునీత, టీడీపీ మండల కన్వీనర్ వంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా తదితరులు ఉన్నారు.

కనకదాసు జయంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఈనెల 18న అనంతపురంలోని గుత్తి రోడ్డులో నిర్వహించే భక్త కనకదాస జయంతి వేడుకలను విజయవంతం చేయాలని బొమ్మనహాళ్ మండల కురుబ సంఘం అధ్యక్షులు నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కనకదాసు జయంతి వేడుకలకు మండలంలోని కురుబలంతా తరలిరావాలని కోరారు. మండల కురుబ సంఘం, మాజీ గౌరవ అధ్యక్షులు దిలీప్‌కుమార్, మాజీ కురుబ సంఘం అధ్యక్షులు పరమేశ్వర్, బొమ్మనహాళ్ సర్పంచ్ లాలుస్వామి పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-శింగనమల : మండలంలోని వెస్ట్ నర్సాపురం పంచా యతీలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నట్లు మంగళవారం సర్పంచ్ గుజ్జల వెంకట రాముడు, పంచాయతీ కార్యదర్శి మహాలక్ష్మి తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ వెస్ట్ నరసాపురం పంచాయతీ చిన్నజలాలపురం, గురు గుంట్ల, వెస్ట్ నరసాపురం, నాగులగుడం, గ్రామాలలో చెత్తా, చెదారం తీసివేయడంతో పాటు మురుగు కాలువలు శుభ్రం చేస్తున్నామని తెలిపారు. అంటువ్యాధులు వ్యాప్తి బ్లీచింగ్ పౌడర్ చల్లించామని, పంచాయతీలో తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు, ఆరోగ్య సిబ్బందితో ప్రజలకు సూచనలు అందించామని, మందులు అందుబాటులో ఉంచామన్నారు. పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు..

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలో శ్రీ సరోజినీ నాయుడు బాలికల హైస్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్ సభా అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన నెట్టి కంటి ఆంజనేయస్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ వాణి రెండవ పట్టణ సీఐ ఏపీ మస్తాన్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో చదువే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతుందన్నారు. ఫేస్‌బుక్ వాట్సప్ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. సెయింట్ ఫీటర్ స్కూల్, మాంటిసోరి స్కూల్, విజ్ఞానజ్యోతి స్కూల్, ప్రతిభా వికాస్ స్కూల్, రైల్వే స్కూల్ అరుణ జ్యోతి స్కూల్, బాలికల హైస్కూల్, మిలీనియం స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ దామోదర్ జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు చంద్రశేఖర్ చిట్టిబాబు వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

చిన్నపిల్లలలో నిమోనియా వ్యాధిని నివారించండి ...

విశాలాంధ్ర-అనంతపురం: చిన్న పిల్లల్లో నిమోనియా వ్యాధి నివారణకు అందరూ కృషి చేయాలని వైద్యాధికారులు పిలుపునిచ్చారు. ప్రపంచ నిమోనియా దినం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇంచార్జ్ అధికారి డాక్టర్ సుజాత కార్యాలయంలోని తన ఛాంబర్‌లో పోస్టర్ల విడుదల చేశారు. డాక్టర్ సుజాత ప్రోగ్రాం అధికారి డాక్టర్ యుగంధర్ నిమోనియా వ్యాధి ఐదు సంవత్సరంలలోపు పిల్లలకు ప్రాణాంతకమైన వ్యాధిగా ఉన్నదని ఊపిరితిత్తులలో అసాధారణ ద్రవం చేరడం వలన శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది కలిగిస్తుందన్నారు. వ్యాధి కారక క్రిములు వైరస్, బ్యాక్టీరియా,ఫంగస్ ఒకరి నుండి ఒకరికి చేరి ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ కలుగుతుంది అన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలకు పోషకాహార లోపం కలిగిన పిల్లలకు 60 సంవత్సరాలు పైబడిన వారికి దగ్గు, జ్వరము, చాతినొప్పి, గళ్ళ పడడం, చర్మం నీలి రంగులోకి మారడం, బరువు తగ్గడం ముఖ్యంగా పిల్లలు శ్వాస పీల్చుకోవడానికి ఇబ్బంది పడడం, డొక్కలు ఎగవేయడం ఛాతి ఎముకలు కింది భాగాన గుంతలు పడడం, ముక్కు పుటాలు ఎగవేయడం ప్రమాదకరమైన లక్షణాలని తెలిపారు. నవంబర్ 12వ తేదీ నుండి ఫిబ్రవరి 25వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఆశాలు, ఏఎన్ఎమ్స్ ఇంటింటి సర్వే నిర్వహించి వ్యాధి గ్రస్తులను గుర్తిస్తారన్నారు

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి-ఎస్టియూ

విశాలాంధ్ర-బెలుగుప్ప : ఉద్యోగ ఉపాధ్యాయుల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన నూతన కూటమి ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని, ఆలస్యం, అలసత్వం లేకుండా 12వ పిఆర్సీకి సంబంధించిన మధ్యంతర భృతిని(ఐఆర్) ప్రకటించాలని ఎస్.టి.యు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. బెలుగుప్ప మండలం 'సమస్యల సేకరణ-సభ్యత్వ నమోదు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాలువపల్లి, దుద్దేకుంట అంకంపల్లి, రామసాగరం, తగ్గుపర్తి, బెలుగుప్ప కోనంపల్లి, జీడిపల్లి, గొల్లలదొడ్డి తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు చేపట్టారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గత పిఆర్సీకి సంబంధించిన బకాయిలను, పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఏపిజిఎల్ఐ ఫైనల్ పేమెంట్లు, మెచ్యూర్ అయిన బాండ్ల పేమెంట్లు చెల్లించాలని కోరారు. పురపాలక ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు, జి.పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని, జిల్లాలో ఆగిపోయిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కె.జి.బి.వి ఉపాధ్యానీయులకు ఎం.టి.ఎస్ అమలు చేస్తు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న జీవో.117 రద్దు చేయాలని, 3,4,5 తరగతుల విలీనాన్ని రద్దు చేసి ప్రతి తరగతికి ఉపాధ్యాయుడిని కేటాయించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమం కొనసాగించాలని కోరారు. ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించాలని కోరారు.పాఠశాలల సమాచారం పంపడానికి వీలుగా ఉన్నత పాఠశాలలకు, స్కూల్ కాంప్లెక్స్‌కు డిజిటల్ అసిస్టెంట్‌ను కేటాయించాలని కోరారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలని కోరారు. 1998,2008 డీఎస్సీ ఎం.టి.ఎస్ ఉపాధ్యాయులకు 62 సంల పదవీ విరమణ వయస్సు, రెగ్యులర్ ప్రాతిపదికన నియామకం చేయాలని కోరారు. కార్యక్రమంలో బెలుగుప్ప మండలం ఎస్టియూ నాయకులు ఇమామ్ సాహెబ్, నాగరాజు, గంగాధర్ పాల్గొన్నారు.

లెదర్ ఫ్యాక్టరీని పునః ప్రారంభించాలి

విశాలాంధ్ర-శింగనమల: ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావుని మంగళవారం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని శింగనమల మండలం రాచేపల్లిలో కొన్నేళ్లుగా మూతపడిన లెదర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తే, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. దీనికి మాణిక్యాల రావు లెదర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం దిశగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వైసీపీ మండల కన్వీనర్ రాజీనామా

విశాలాంధ్ర-కణేకల్లు : కనేకల్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కురుబ ఆలూరు చిక్కన్న వైసీపీ మండల కన్వీనర్ పదవికి రాజీనామా చేశారు. నాకు ఆరోగ్యం, బాగా లేనందున, పార్టీకి రాజీనామా చేశానని, సహకరించిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. నా జీవితకాలమంత పార్టీలోనే ఉంటాను, పార్టీ సిద్ధాంతాలు పాటిస్తానని వెల్లడించారు.

ఉపాధి పనుల్లో రూ.1.18 కోట్లు దుర్వినియోగం

విశాలాంధ్ర-శెట్టూరు : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ 17వ రౌండ్ ప్రజా వేదికను మంగళవారం పీడి సలీం బాషా, అడిషనల్ పీడీ సుధాకర్‌రెడ్డి, విజిలెన్స్ అధికారి రమణారెడ్డి ఇంచార్జ్ ఎంపీడీవో రఘు రామారావు, ఆధ్వర్యంలో నిర్వహించారు. 2023 -24,ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం కింద 10 కోట్ల, 81 లక్షల విలువైన పనులు జరగక మొత్తం కోటి, 18 లక్షల దుర్వియోగమైనట్లు సామాజిక తనిఖీ బృందం తమ పరిశీలనలో గుర్తించి బహిరంగ వేదికకు నివేదించింది అయితే అధికారులు మాత్రం 44 లక్షల, 640 రూపాయలకు రికవరీకి ఆదేశించారు. మండల ఉపాధి అధికారులకు సిబ్బందికి 2,32,500 అపరాధ రుసమ విధించారు. 33, లక్షల 88 వేల సంబంధించిన వర్కును పరిశీలన చేయాలని సూచించారు. 63 లక్షల 54 విలువైన పనులకు సంబంధించిన ఫోటోలు ఇతర వివరాలు ఉపాధి సిబ్బంది చూపడంతో ఆ మొత్తాన్ని డ్రాప్ చేశారు ఎస్టియం కోనయ్య, ఎస్ఆర్పి లక్ష్మీనారాయణ, ఏపీవో నీరజ, రమేష్, సోమనాథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్, నగేష్ స్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఉపాధ్యాయినికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుని జి. సుజాత రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఆంగ్లం సులభంగా బోధించటానికి చార్టుల ద్వారా పిల్లలకు నేర్పించారు. అంకితభావం, నిబద్ధతతో విద్యార్థులకు ఆంగ్ల భాష పై మక్కువ పెంచే విధంగా విద్యాబోధన చేశారని ఆమె సేవను గుర్తించి ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు ఇచ్చి సత్కరించిందని పాఠశాల అధ్యాపక బృందం పేర్కొంది. ఉపాధ్యాయులందరూ హర్షం వ్యక్తం చేశారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఎరువుల విక్రయాలలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎరువుల దుకాణాల నిర్వాహకులను ఇంటర్నల్ స్క్వాడ్ ఏడిఏ వెంకటరాముడు హెచ్చరించారు. మంగళవారం విడపనకల్లు మండలం గడేకల్లు, విడపనకల్లు గ్రామాల్లో పలు ఎరువులు దుకాణాలను తనిఖీ చేశారు.అనంతరం స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిసులు మరియు ఫారంలు వెరిఫై చేయగా లైసెన్స్ లో ఇంక్లూజన్ లేనివి పలు రకాల ఎరువులు డిఏపి కాంప్లెక్స్ ఎరువులను మరియు ఆర్గానిక్ ఫెర్టిలైజర్స్‌కు సంబంధించి దాదాపు 5 లక్షల విలువైన ఎరువులను సేల్స్ అమ్మకాలను జువారి జై కిసాన్ జంక్షన్ ఎరువుల షాప్ నందు నిలుపుదల చేసినట్లు తెలిపారు. డీలర్లు పురుగుమందుల ఎరువులను ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు చేయాలని సూచించారు.

నర్సరీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-బెలుగుప్ప : మండలంలోని డివిజన్‌లో షెడ్‌నెట్ నర్సరీలను కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి కృష్ణ తేజ మంగళవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కళ్యాణదుర్గం డివిజన్, బెలుగుప్ప మండలంలో ఉన్న నర్సరీ నిర్వాహకులు నర్సరీ చట్టం 2010 ప్రకారం నర్సరీ లైసెన్స్ రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విత్తనాల ప్యాకెట్ మీద విత్తన రకము, లాట్ నెంబరు, కంపెనీ విత్తన లేబుల్‌ని చూసి నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. విత్తనాలు కొన్న ఒరిజినల్ రసీదును జాగ్రత్తగా భద్రపరచుకుని నర్సరీ రిజిస్టర్ నందు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. నర్సరీ రిజిస్టర్‌లను మరియు ఎప్పటికప్పుడు నారు ధరల పట్టికను నర్సరీ బయట ఉంచాలని సూచించారు.

రైల్వే సంఘ్‌ను గెలిపించుకుందాం...

విశాలాంధ్ర-గుత్తి: రైల్వే స్టేషన్‌లో సంఘ్ కార్యాలయంలో మంగళవారం డీజల్ బ్రాంచ్ కార్యదర్శి సుభాష్ బాబు ఆధ్వర్యంలో డిసెంబర్ 4, 5, 6వ తేదీలలో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నేషనల్ రైల్వే ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ డిసెంబర్ 4, 5, 6వ తేదీన జరగనున్న రైల్వే ట్రేడ్ యూనియన్ ఎన్నికలలో గెలుపు కోసం ప్రతి ఒక్కరూ రైల్ ఇంజన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరారు. మీ సమస్యలు పరిష్కరించడానికి ఎప్పుడూ ముందంజలో ఉంటానని తెలిపారు

నేడు ఉద్యమ నేతల సంతాప సభ

ఉద్యమ నేత లక్ష్మన్న (ఫైల్ ఫొటో)

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం .. ఎస్‌టియు రాష్ట్ర ఉద్యమ నేతలు లక్ష్మన్న, సూర్యనారాయణ గౌడ్‌ల సంతాప సభ బుధవారం సిపిఐ కార్యాలయంలో ఎస్‌టియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎస్.రమణ రెడ్డి, ఎస్.రామాంజినేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంతాప సభకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ జిల్లా కార్యదర్శి జాఫర్ హాజరౌతున్నట్లు ఎస్‌టియు నాయకులు తెలిపారు.

జపాన్ బృందంతో జెఎన్‌టీయూ వీసీ భేటీ

విశాలాంధ్ర - జెఎన్టియు ఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇన్చార్జ్ ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు మంగళవారం విజయవాడలో జపాన్ బృందంతో బేటి అయ్యారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ కళాశాలలో ఉన్న 16 యూజీ కోర్సులు, 28 పీజీ, 05 ఫార్మసీ, 5 పీజీ ఫార్మసీకోర్సులు, పరిశోధత్మక ఆవిష్కరణలను, పారిశ్రామిక అనుబంధంతో శిక్షణ నైపుణ్యాలు ఉన్నాయని తెలిపారు. జె.ఎన్.టి.యు.ఏ. 04 అనుబంధ కళాశాలలు, 67 ఇంజినీరింగ్ కళాశాలలు, 36 ఫార్మసీ కళాశాలలు, 12 ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలు, ఉన్నాయని, దీనితో పాటు ప్రత్యేకంగా పీహెచ్డీ ప్రోగ్రాములు ఆఫర్ చేస్తున్నామని చెప్పారు. ప్రపంచంలో ఉన్న ఐసీసీఆర్ దేశాల విద్యార్థుల సౌలభ్యంతో ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్జాతీయ ఒప్పందాలకు ప్రత్యేక డైరెక్టరేట్ ఉన్నదని చెబుతూ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని వివరించారు. స్ట్రక్చరల్ ఇంజినీరింగ్, మెకా ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్, విఎల్ ఎస్ఐ, సెమీ కండెక్టర్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మొదలైన ఇతర దేశాల విశ్వ విద్యాలయాతో స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఇంజినీరింగ్, ఫార్మసీ అధ్యాపకుల సామర్థ్యాలు మెరుగుపరచడం కోసం విశ్వవిద్యాలయం అనేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. జపాన్ బృందంలో టొయామా డిస్ట్రిక్ట్ తరపున పరిశ్రమల వ్యవహారాల డైరెక్టర్, హాంగోయు మిస్, టొయామా తరపున ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల చూసే ఐటొబో, డైరెక్టర్ అఫ్ ఇండస్ట్రియల్ ట్రేడ్ మురాటా , అకిరో యొకాటా పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర నిధులతో జరుగుతున్న పనులను పూర్తి చేయాలి



విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జరుగుతున్న వివిధ రకాల పనులను పూర్తి చేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. నగరంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన పనులను, ప్రజలు ప్రజలు కోరిన పనులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలన్నారు ఎంపీ నిధులను, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కన్వర్జెన్సీ సెంట్రల్ ఫండ్ ఇతర నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు, బీటీ రోడ్స్, గ్రామీణ సడక్ యోజన క్రింద రోడ్లు, కమ్యూనిటీ భవనాలు ఇతర రకాల పనులను పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఎస్ఈ పీఆర్ సలీం, పీఆర్ ఈఈ ప్రభాకర్, డిఈలు సిబ్బంది పాల్గొన్నారు.

టీసి వరుణ్‌కు అహుడ చైర్మన్ పదవి కేటాయింపుపై హర్షం

విశాలాంధ్ర-గుత్తి: ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్‌కు అహుడా చైర్మన్ పదవి కేటాయింపుపై గుత్తి పట్టణంలో ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ గుంతకల్ సమన్వయకర్త వాసగిరి మణికంఠ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్‌కు అహుడా చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌కు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 14న గురువారం అనంతపురం జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా గుత్తి పట్టణ శివారులో గల బాట సుంకలమ్మ వద్ద నుంచి అనంతపురం వరకు భారీ కాన్వాయ్‌తో ర్యాలీతో జనసేన నాయకులతో కలిసి ఘన స్వాగతం పలుకుతామని, ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

విశాలాంధ్ర-బెలుగుప్ప : బెలుగుప్ప ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి పి.హరి ప్రసాద్‌రెడ్డి తాను 2000లో పదవ తరగతి చదివిన పాఠశాలకు బడి రుణం తీర్చుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా రూ.15 వేల విలువగల ఎస్ టైప్ చైర్స్ పాఠశాలకు వితరణ చేశ్శారు. పాఠశాలకు ఎస్ టైప్ చైర్స్ ఇచ్చిన విద్యార్థి హరి ప్రసాద్ రెడ్డి ని ఎంఈఓ లు మల్లారెడ్డి, హరికృష్ణ ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఉపాధ్యాయలు పాఠశాల కమిటీ చైర్మన్ రుద్రయ్య అభినందించారు. సిఆర్పి శంకర్ కూడా అభినందనలు తెలిపారు.

వైద్య సిబ్బందిపై అసత్య ఆరోపణలు మానుకోండి..

విశాలాంధ్ర-పామిడి: సక్రమంగా విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిపై లేనిపోని ఆరోపణలు చేసి భ్రష్టు పట్టించడం తగదని డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బయట డాక్టర్లకు డబ్బులు ఇచ్చి కూడా గంటల తరబడి క్యూలో నిలబడతారని, ఇక్కడ మాత్రం ఒక్క పది నిమిషాలు సమయం అలస్యమైతే కలెక్టర్లకు ఫిర్యాదులు చేస్తున్నారు. గతంలో పనిచేసిన వారు ఏ మాత్రం మెరుగైన వైద్యం చేయకుండా పామిడి పట్టణ ప్రజలను గాలికి వదిలేసే వారని, ఇప్పుడు మెరుగైన వైద్యం చేస్తుంటే ఇలాంటి వారిపై ఆరోపణలు చేస్తే ఎలా అన్నారు. తగిన సాక్షాలు లేకుంటే కేసులు పెట్టవలసి వస్తుందని విధులకు ఆటంకాలు కల్పించడం మంచిది కాదన్నారు.

ఆర్యవైశ్య స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి రాజు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని టీడీపీ సీనియర్ నాయకుడు నాగల్లి రాజుకు ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈయనకు ఓబులాపురం టిడిపి నాయకులు బించబసప్ప, తాయప్ప, కొల్లారప్ప, నాగలిరాజుకు పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించారు.

సజావుగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ నాయక్ అధ్యక్షతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిసిడిపి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ శిక్షణ కార్యక్రమానికి అందరూ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ,డిజిటల్ సహాయకులు, విఓ లీడర్స్ ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో శిక్షణ కార్యక్రమం సజావుగా జరిగింది. సూపరెండెంట్ బలరాం, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి పాల్గొన్నారు.

పి.యాలేరులో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-ఆత్మకూరు: పి.యాలేరు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రవి, మండల వ్యవసాయ అధికారి జి.సుచరిత, ఆర్ఎస్‌కె సిబ్బంది, రైతులు హాజరయారు. ప్రస్తుత ఖరీఫ్ 2024 సీజనుకు సంబంధించి పి ఎమ్ ఎఫ్ బి వై. ఆర్ డబ్ల్యు బి సిఐఎస్ పథకాలలో ఆయా జిల్లాలలో ఎంపిక చేసిన పంటలను సాగుచేసే రైతులందరూ కేవలం ఈ పంట డేటా(ఈ కెవైసి, సోషల్ ఆడిట్ పూర్తి చేసిన తర్వాత) ఆధారంగా పంటల బీమా పథకంలో తప్పనిసరిగా నమోదు చేయబడతారన్నారు.. ప్రీమియం కూడా రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించిస్తుందన్నారు.

ఘనంగా ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

విశాలాంధ్ర-కూడేరు : మండల పరిధిలోని జల్లిపల్లిలో మంగళవారం శ్రీ కోదండ రామస్వామి దేవాలయం నందు కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా సీతారాముల ఉత్సవ విగ్రహాలను. భక్తి శ్రద్ధలతో. భజనలు సేస్తూ పల్లకిలో ఊరేగించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 13, నవంబర్ 2024

14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు

వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర,బ్యూరో శ్రీ సత్య సాయి – 57 వ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ టీ.యస్. చేతన ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా, సత్యాసాయి జిల్లా డి.ఈ.ఓ. కిష్టప్ప ఆవిష్కరించారు ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని సెక్రెటరీ తెలిపారు. 14 తారీఖు గ్రంథాలయ వార్సోవాల ప్రారంభం బాలల దినోత్సవం,15 న పుస్తక ప్రదర్శన,16 న గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుట, 17న కవి సమ్మేళనం, 18న విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ వ్యాసరచన, క్రీడా పోటీల నిర్వహణ 19 న మహిళా దినోత్సవం, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన వారోత్సవాల ముగింపు కార్యక్రమలతో వారోత్సవాలు ముగుస్తాయని కార్యదర్శి రమా తెలియజేసారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు జయరాం, రామం జీనమ్మ, జయసింహరాజు, కాజామొద్దీన్, వెంకట రమనప్ప, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది రైతులకు ఎంతో ఉపయోగం

విశాలాంధ్ర-అమడగూరు: పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం రైతులందరికీ అనేక రకాలుగా ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారి రమణాచారి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చీకరేవులపల్లి, పేరవాండ్లపల్లి గ్రామాలలో ఏవో రమణాచారి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త సనావుల్ల వేరుశనగ విత్తన శుద్ధి చేసిన తర్వాత విత్తనాలను ఎత్తుకోవాలని, కంది పంట పూత పిందెదశలో పచ్చపురుగు నివారణ కోసం ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు ఎకరాకు. మరియు 19-19-19 కేజీ ఎకరాకు బోరాన్ 0.50, కేజీ ఎకరాకు మొగ్గ విడిచిన తర్వాత పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. పవన్, ధనుంజయ్, రవీంద్ర, మనోజ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

రూ.20వేల పెట్టుబడి సాయం తక్షణమే రైతులకు అందించాలి

తహసీల్దార్‌కు సీపీఐ నాయకుల వినతి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా రైతులకు తక్షణమే పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఐ పార్టీ రైతు సంఘం నాయకులు ముదిగుబ్బ మండల డిప్యూటీ తహసిల్దార్ నారాయణస్వామికి వినతిపత్రం అందించారు, అనంతరం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, ఆ పార్టీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి దాబా రామకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా నాయకులు కమతం కాటమయ్యలు మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏటా పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కాగా అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్టీఆర్ రైతు భరోసా పథకం కింద ఇచ్చే పెట్టుబడి సాయం గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు, అదేవిధంగా మండలంలో ప్రధానంగా రైతులు ఎదుర్కొంటున్న ఎదుర్కొంటున్న చుక్కల భూముల సమస్యను పరిష్కరించి 22 (ఏ) నిషేధిత జాబితాలో ఉన్నపాత పట్టా భూములు తక్షణమే రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు, మిగతా రాష్ట్రాల్లో మాదిరిగా ఇక్కడి రైతులకు కూడా 5000 రూపాయలు పింఛన్ మంజూరు చేయాలన్నారు, ఇదిలా ఉండగా సోమవారం జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కూడా ఎన్టీఆర్ రైతు భరోసా కింద ఇచ్చే పెట్టుబడి సాయం గురించి చర్చించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో స్పష్టం అవుతుందన్నారు, కావున ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు మంజూరు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వానికి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి తిప్పయ్య , స్థానికసిపిఐ నాయకులు రాధాకృష్ణ ,ఆ దెబ్బ , శంకర, మంగలి శీన, ఈశ్వర్ నాయక్, ఏఐఎస్ఎఫ్ నాయకులు దేవేంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన ఎన్‌డిఏ కూటమి నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని గాంధీ నగర్ రైల్వే స్టేషన్ పోయే దారిలో రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షపు నీరు ఉండడంతో ప్రజలు వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మంగళవారం ఆ బ్రిడ్జి తీరును ఎన్డీఏ కూటమి నాయకులు పరిశీలించారు. అనంతరం అక్కడ చేయవలసిన మరమత్తుల విషయంపై రైల్వేతోపాటు మున్సిపల్ అధికారులు దృష్టికి కూడా తీసుకెళ్లారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని నాయకులు తెలిపారు. నిత్యం నీరు ఉండడంతో చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్న విషయాన్ని గమనించామని శాశ్వత పరిష్కారాన్ని చేపడుతామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులు కూడా వేగవంతంగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు సుధాకర్, ఆరోగ్యశాఖ మంత్రి ఎన్డీఏ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొన్నారు.

ఘనంగా పాండురంగ గ్రామోత్సవం..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శ్రీ పాండురంగ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాస శుద్ధ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలో పాండురంగానికి ప్రత్యేక పూజలను, అభిషేకాలను అర్చకులు నిర్వహించారు. పాండురంగ స్వామిని అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. విశేష అలంకరణ గావింపబడిన పాండురంగ స్వామిని ప్రత్యేక వాహనములో పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వందలాది మంది భక్తులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి ఎన్డీఏ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. హరీష్ కు ఆలయ కమిటీ వారు ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తబ్బుల శ్రీనివాసులు, ఈవో నాగరత్నమ్మ ఆలయ సిబ్బంది భక్తాదులు పాల్గొన్నారు.

డిసెంబర్ 8న నేషనల్ వర్క్ షాప్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: డిసెంబర్ 8న కడపలో నిర్వహించనున్న నేషనల్ వర్క్ షాపును విజయవంతం చేయాలని వర్క్ షాప్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సత్య నిర్ధారణ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో ప్రజాసంఘాల పాత్ర పెంపుదల కొరకు, స్వచ్ఛంద సంస్థల మధ్య పరస్పర సహకార వ్యవస్థ ఏర్పాటు కొరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని, భవిష్యతిలో నేషనల్ వర్క్ షాపును విస్తృతం చేసేందుకే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సామాజిక అభివృద్ధిలో మరింత భాగస్వామ్యమును ప్రజాసంఘాల ప్రతినిధులకు కలిగించడానికి ఈ జాతీయ సదస్సు సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని, రాబోయే రెండు సంవత్సరాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చిస్తూ తగిన సలహాలను కూడా తీసుకుంటామని, ప్రజా ఆరోగ్యం పర్యావరణ అంశాలు కూడా చర్చిస్తామన్నారు. కళారూపాల ప్రదర్శనలు కూడా పెంచుకోవాలని తద్వారా సదస్సుకు సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 73వ రాజ్యాంగ సవరణ అవగతం చేసుకోవడానికి ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యావ్యవస్థ నూతన ఆవిష్కరణలు సమకాలిక విద్యావ్యవస్థ లోపాలు వాటి అంశాలను గురించి మేధావుల ద్వారా చర్చిస్తామని తెలిపారు. సదస్సుకు చైర్మన్‌గా ఇసాక్, వైస్ చైర్మన్‌గా కుతుబుద్దీన్, జనరల్ సెక్రటరీగా పోలా ప్రభాకర్ ముఖ్య అతిథులుగా వ్యవహరిస్తారని తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండదు..

విద్యుత్ శాఖ- ఏఈ. కొండయ్య

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మార్కెట్ యార్డ్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మత్తులకై ఈనెల 13వ తేదీ బుధవారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ కొండయ్య తెలిపారు. వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ సబ్‌స్టేషన్ పరిధిలోని శాంతినగర్, మున్సిపల్ ఆఫీస్, కదిరి గేట్,చంద్రబాబు నగర్, శివానగర్, కేశవ నగర్, చెన్నూరు, గోట్లూరు తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎంపిక...

విశాలాంధ్ర-ధర్మవరం: ఏపీ బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీని స్థానిక సాయిబాబా ఆలయంలో సమావేశం అనంతరం కమిటీని ఎంపిక చేశామని మంగళవారం జిల్లా అధ్యక్షులు నామాల శంకర్ తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా బండి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా గోకుల రవి, కార్యదర్శిగా జంగమన్న,సహాయ కార్యదర్శిగా బెల్లం తిరుపాలు, కోశాధికారిగా కొండయ్య, కమిటీ సభ్యులు కలిసి నూతన డైరెక్టర్ గా బీసీ మల్లన్న ,గిరక నాగేంద్ర, జింక ఈశ్వరయ్య, నాగరాజు, ఎర్రగుంట నాగేంద్ర, తాడిమర్రి ఆదినారాయణలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశగాల్ల శ్రీనివా సులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమం పై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ పదిమంది అభ్యర్థులకు ఒక వాలంటరీల చొప్పున సాయంకాలం సమయంలో రెండు గంటల పాటు విద్య బోధన చేయాలని సూచించారు. వీరికి మార్చి నెలలో స్కూల్ సొసైటీ ద్వారా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వాలంటరీ పారితోషకం ఆశించకుండా స్వచ్ఛందంగా పనిచేయాలన్నారు. మండలంలో మహిళలు అక్షరాస్యత చాలా తక్కువ ఉందని దీనిని పూరించి మండలం లో అక్షరాస్యతలో ముందుకు తీసుకురావాలని తెలిపారు. ఏపీఎం తిమ్మన్న మాట్లాడుతూ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని అక్షరాస్యతకు కృషి చేయాలని తెలిపారు. వయోజన విద్య డివిజన్ సూపర్వైజర్స్ వరప్రసాద్ వ మండల సమైక్య అధ్యక్షురాలు తిప్పమ్మ, క్లస్టర్ సీసీలు పాల్గొన్నారు.

ప్రజా పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్..

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 14న తలపెట్టిన ప్రజాపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ తెలిపారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ నాయకులతో పాటు పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని, కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఉచిత ఇసుక అమలు సరిగా లేదని, నిత్యావసర ధరలు తగ్గించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెనువెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో ఉద్యోగుల తొలగింపును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పోలవరం నిర్వాసితులకు పరిహారము, ప్యాకేజీ ఇచ్చి, ప్రాజెక్టును విని వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మారుతి తోపాటు పెద్దన్న ,సిహెచ్ భాషా, ఎస్ఎఫ్ఐ నాగార్జున పాల్గొన్నారు.

రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శ్రీనివాసులు

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గా కొత్త చెరువు మండలం గోరంట్ల పల్లి గ్రామానికి చెందిన బోలకొండ శ్రీనివాసులు, నీ అధిష్టానం ఎంపిక చేసి ఉత్తర్వులు వచ్చాయని ఆయన తెలిపారు. సత్యసాయి జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులుగా ఉండి పార్టీకి మరియు విద్యార్థుల యొక్క సమస్యల పరిష్కారం కోసం గతంలో ఎన్నో పోరాటాలు నిర్వహించామన్నారు. ఇందుకు తన సేవలను గుర్తించి డైరెక్టర్ గాతనకు అవకాశం కల్పించినందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు కురుబల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

రీ సర్వే భూముల సమస్యలను పరిష్కరించండి

సిపిఐ నాయకులు తాహసిల్దార్‌కు వినతిపత్రం



విశాలాంధ్ర-తలుపుల: మండల కేంద్రంలో తాసిల్దార్ రెడ్డి శేఖర్‌కు సిపిఐ నాయకులు రీ సర్వే భూములపై ఉన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం వినతి పత్రం అందజేశారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ బండ్లపల్లి పంచాయతీలో రీ సర్వే చేసినప్పుడు రైతులకు భూమి తగ్గడం ఎక్కడం జరిగిందని బ్యాంకుల్లో క్రాప్ లోను రెన్యువల్ చేయడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలన్నీ తక్షణమే పరిష్కారం చేస్తామని తాహసిల్దార్ తెలియజేశారు. సిపిఐ నాయకులు మండల కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు హసన్ ఎల్వి రమణ, సహాయ కార్యదర్శులు సిద్దయ్య, ఖాదర్ బాషా, హుస్సేన్ భాష, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర వార్తకు స్పందన..

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల పరిధిలో ఇటీవల గత వారం పలగలపల్లి పంచాయతీలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రామ సభ ఫ్లెక్సీలో నియోజకవర్గ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఫోటోను అధికారులు మరిచారని వచ్చిన విశాలాంధ్ర వార్తా కథనానికి స్పందించిన అధికారులు, మంగళవారం కోడూరు పంచాయతీ సుబ్బరావు పేటలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఫ్లెక్సీలో అధికారులు మర్చిపోకుండా ఎమ్మెల్యే బాలకృష్ణ ఫోటో వేయడంతో నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు, ఇటీవల జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఫోటో లేకపోవడంతో ఆయన వ్యక్తిగత కార్యదర్శి సురేంద్రబాబు, అధికారులను మందలించడం విదితయే.

సర్పంచులకు ఎంపిటిసిలకు శిక్షణ

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మీద శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎం.పి.పి. గీత, మండల ప్రత్యేకాధికారి పద్మావతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏం.పి.డి.ఓ. నరేష్ కృష్ణ కోర్సు డైరెక్టరుగా పంచాయితీ కార్యదర్శి బుజ్జి బాబు నాయక్ శిక్షకులుగా వ్యవహరించారు. ప్రజలందరి భాగస్వామ్యంతో జి పి డి పి తయారు చేయాలని సూచించారు.

రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు అన్యాయం

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ ధ్వజం

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో చేనేతకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారా యణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2లక్షల 94వేల కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్లో అనేక రంగాలకు గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్లో అదనంగా కేటాయింపులు చేసిన తెలుగుదేశం ప్రభుత్వం వ్యవసాయం తరువాత మన దేశంలోనే చేనేత పరిశ్రమ రెండవది ఇప్పటికే అనేక సంక్షోభాలను ఎదుర్కొంటుందని తెలిపారు.ఇటువంటి సందర్భంలో చేనేతకు బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వవలసింది పోయి ఎక్కడ కూడా చేనేతకు ప్రాధాన్యత ఇవ్వలేదు అని, ఎన్నికల సమయంలో చేనేత పరిశ్రమను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ లో తీవ్ర అన్యాయం చేసిందని వారు మండిపడ్డారు.గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నేతన్ననేస్తం పథకానికి 198 కోట్లు తమ వార్షిక బడ్జెట్లో 200 కోట్లు కేటాయిస్తే ఆ ప్రభుత్వం పైన బడ్జెట్లో 200 కోట్లు చాలదు కనీసం 1000 కోట్లు కేటాయించాలని అనేక ఆందోళనలో అన్ని సంఘాలతో పాటు ఆనాడు తెలుగు నాడు చేనేత కార్మిక సంఘం కూడా ఆందోళన చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు.మరి ఈనాడు అందరితోపాటు వారు కూడా కోరిన విధంగా నేడు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించడంలో చిన్న చూపు చూడటం ఆశ్చర్యానికి గురి చేస్తోందని తెలిపారు.రాష్ట్రంలోని సహకార సంఘాలకు గత ఆరు సంవత్సరాల నుండి ఎన్నికలునిర్వహించకుండా, సహకార సంఘాలకు రావలసిన 98 వేల కోట్ల రూపాయలు చెల్లించకుండా, సహకార సంఘాలను నిర్వీర్యం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వార్పు, రేసం రేట్లు రంగులు రసాయనాల రేట్లు పెరిగి, చేనేత వస్త్ర ఉత్పత్తి చేయాలంటే మాస్టర్ వీవర్లకు దిక్కుతోచని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చేనేత పరిశ్రమను ఆదుకోవడానికి తమ బడ్జెట్లో 2000 కోట్ల రూపాయలు కేటాయించి చేనేతను ఆదుకోవా ల్సింది పోయి కనీసం ఆ ఊసే ఎత్తని పరిస్థితి దాపురించడం దారుణం అని తెలిపారు. రాష్ట్రంలో చేనేత సంక్షేపాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితి నిత్యం మనం చూస్తూనే ఉన్నామని పనులు లేక, చేతిలో డబ్బులు లేక, తల్లి తండ్రి పిల్లాపాపలను పస్తులతో ఉంచలేక అది చూసి తట్టుకోలేక ఆత్మహత్యలకు ఆకలి చావులకు గురవుతున్న పరిస్థితి ఈ ప్రభుత్వాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 2000 కోట్ల రూపాయలు కేటాయించి చేనేత కార్మికులకు నేతన నేస్తం 24 వేల రూపాయల ను కార్మికుల ఖాతాలో జమచేసి చేనేత పరిశ్రమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

టిడిపి సభ్యత్వ నమోదు కార్యకర్తలకు శ్రీ రామరక్ష

విశాలాంధ్ర-గోరంట్ల: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తలు నాయకుల బాగు కోసం నూతనంగా చేపడుతున్న సభ్యత్వ నమోదుతో ఐదు లక్షల వరకు కార్యకర్తలకు ప్రమాద బీమా సౌకర్యం అమలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్ తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ ఆదేశాల మేరకు.... గోరంట్ల నాలుగవ వార్డులో గల సంత మార్కెట్ వీధి, పులేరు రోడ్డు తదితర ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి ఎఫ్ పిషాప్ డీలర్ షేక్ అఖ్మతుల్లా ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని జోరుగా నిర్వహించారు. టిడిపి సభ్యత్వ నమోదు వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ప్రమాద భీమా తదితర ప్రయోజనాలు పొందవచ్చని కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్,పార్లమెంటు కార్యదర్శి అఖ్మతుల్లా, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్, మహిళా నాయకురాలు నాగమణి, వాల్మీకి సోము, ముని, ఐటిడిపి శ్రీశైలం శ్రీనివాసులు, మామిడికాయల హరిప్రసాద్, చైతన్య, ఉస్మాన్ మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రూ.6.54 కోట్లతో ఉపాధి పనులు..

రూ. 31 వేలు దుర్వినియోగం

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు : స్థానిక ప్రభుత్వ సమీకృత బాలుర వసతి కేంద్రం ఆవరణలో మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక గ్రామ సభ జరిగింది. 2023-24 ఏడాదిలో చేపట్టిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో గుర్తించిన విధుల దుర్వినియోగ నివేదికను ప్రజా వేదిక గ్రామసభలో వెల్లడించారు. రూ. 6.54 కోట్లతో 1831పనులు చేపట్టినట్లు రూ. 31వేలు నిధులు దుర్వినియోగం అయినట్లు తనిఖీ బృందం అధికారుల దృష్టికి తెలిపారు. వెంటనే రికవరీ చేయాలని పీడీ విజయ్ ప్రసాద్ ఆదేశించారు. అంబుడ్స్ మెన్ వెంకట శివారెడ్డి, ఏపీడీ జ్యోతి, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, తహసిల్దార్ అనంతా చారి, ఏపీడీ అసిస్టెంట్ ప్రతాప్ రెడ్డి, ఏపీఓ సుధాకర్, టెక్నికల్ సిబ్బంది ఆంజనేయులు, రాజారెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం,ఇద్దరికి గాయాలు

వెంటనే స్పందించిన ఎస్ఐ వెంకటేశ్వర్లు



విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ఆర్టీసి బస్టాండు ఎదురుగ మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ద్విచక్ర వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీ కొట్టుకోవడంతో ఇద్దరు గాయపడ్డారు,రక్త గాయాలయ్యి రోడ్డు మీద పడి ఉన్న క్షతగాత్రులను స్థానికులు వెంకటనే పైకి లేపారు. అదే సమయంలో పోలీస్ స్టేషన్‌కు ఆ దారిలోనే వెళ్తున్న యస్ఐ వెంకటేశ్వర్లు వెంటనే గాయపడ్డవారికి ధైర్యం చెప్పి,తన జీపులో ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు. ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఎస్ఐను వాహనదారులు శభాష్ పోలీస్ అంటూ అభినందించారు.

ప్రజా సమస్యల వేదికలో 12 వినుతలు,...

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మండల పరిధిలోని కోడూరు పంచాయితీ సుబ్బారావు పేట గ్రామంలో మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ నేపథ్యంలో గ్రామంలో సమస్యల పరముగా 12 వింతలు అందినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో సర్వేయర్ కోదండపాణి, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణ

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని ఎండిఓ కార్యాలయం నందు మంగళవారం ఎం పి డి ఓ. నరస్వతి అధ్యక్షతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జి పి డి పి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి స్టేట్ ట్రైనింగ్ సెంటర్ (ఎస్‌టిసి) విద్యారమ హాజరై, శిక్షణా సజావుగా జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, వీఓ లీడర్స్ పాల్గొన్నారు.

పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై సమావేశం

విశాలాంధ్ర-లేపాక్షి : లేపాక్షిలోని జిల్లా పరిషత్ ఉన్నత (ఉర్దు) పాఠశాల లో మంగళవారం 2025-2026 సంవత్సరానికి పంచాయితీ అభివృద్ధి ప్రణాళికపై మండల స్థాయి అధికారులు, గ్రామ కార్యదర్శులు, డిజిటల అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయితీల్లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని, అవి ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు ఉండాలని ఎంపిడిఓ నరసింహమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి 'ఆనందకుమార్, టిఓటిలు రమేష్, సాయిప్రసాద్, నేత్ర, చంద్రకళ పాల్గొన్నారు.

డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించిన నాయకులు అధికారులు

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలో దర్గాపేటలోని 7వ వార్డు నందు డ్రైన్ కాలువలు పాడైపోయి ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా ఏర్పడి బాబయ్య దర్గాకు వచ్చే భక్తులకు అనేక ఇబ్బందులకు పాలై మురుగు కాలువల ద్వారా మురుగు బయటకు వచ్చి ప్రజలకు భక్తులకు అనేక ఇబ్బందులు కలుగుతున్న తరుణంలో ఈ విషయాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి వెంటనే స్పందించి మైనార్టీ టీడీపీ నాయకుడు దాదు, ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో డ్రెయిన్ కాలువల పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆ పనులను తెలుగుదేశం పార్టీ నాయకులు ఎక్స్ ఎంపీపీ చిన్న వెంకటరాముడు, త్రివేంద్ర, పోతిరెడ్డి, రామలింగ,ఇతర ముస్లిం నాయకులు కలసి పరిశీలించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ,మరియు మున్సిపల్ ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్‌కుమార్, పనులను పరిశీలించి వారికి తగిన సూచనలను చేశారు ,దర్గా సర్కిల్ నుండి ఘనగరి స్కూల్ వరకు గల డ్రైన్ మీద ఉన్న మెట్లు కాంపౌండ్ వాల్ బిల్డింగ్స్ ఓనర్స్ తామే తొలగించుకొని పూడిక, తీసివేయడానికి సహకరించాలని వారు గృహ యజమానులను ఆదేశించారు.

వినికిడి సమస్య లేని ఆంధ్రప్రదేశ్‌ను తయారుచేద్దాం

విశాలాంధ్ర-ధర్మవరం: వినికిడి సమస్య లేని ఆంధ్రప్రదేశ్‌గా కొనసాగించాలని ఆరోగ్య శాఖామంత్రి ఎన్డీఏ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎన్జీవోహంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ఓ.. సెల్వియా సల్మాన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మెడికల్ ఆఫీసర్లకు, సూపర్వైజర్లకు, ఆశా కార్యకర్తలకు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పట్టణం గ్రామాలలో వినికిడి లేని వారిపై సర్వే చేసి నివేదికను తయారు చేయాలని తెలిపారు. ఈనెల 25వ తేదీ పోతుకుంట రోడ్డు నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో వినికిడి లోపం ఉన్నవారికి స్క్రీనింగ్ చేసి ఉచితంగా వినికిడి మిషన్ ఇవ్వబడునని తెలిపారు. అనంతరం మంత్రి ఎన్డీఏ కార్యాలయ ఇంచార్జ్ హరీష్‌బాబు మాట్లాడుతూ అంధ్రప్రదేశ్లో వినికిడి లోపం ఉన్న వారిని సర్వేలో గుర్తించి అందరికీ న్యాయం జరిగేటట్లు అధికారులు చూడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయంతో పని చేసినప్పుడే కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లతోపాటు బిఎల్‌టీఓ డాక్టర్ తిప్పయ్య నాయక్, ఆప్తాలిమిక్ ఆఫీసర్, సిహెచ్వోలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఫోక్సో కేసులో నిందితుడికి జీవితకాల జైలుశిక్ష...

రూ,1000, జరిమానా.. రూ, 10 లక్షలు బాధితురాలికి నష్టపరిహారం.. తీర్పు వెల్లడించిన పాక్సో న్యాయమూర్తి

విశాలాంధ్ర-గోరంట్ల: ఫోక్సో కేసులో నిందుతుడికి జీవిత కాలం శిక్ష తో పాటు వెయ్యి రూపాయల జరిమానాను పొక్సో న్యాయమూర్తి రాజ్యలక్ష్మి తీర్పు వెల్లడించారు,గోరంట్ల మండలంలోని నార్సింపల్లి గ్రామానికి చెందిన గొల్ల ఆదినారాయణ (54)" తండ్రి లేట్ రామప్ప , శ్రీ సత్య సాయి జిల్లా అను అతనికి జీవిత ఖైదు జైలుశిక్ష,రూ. 1000 జరిమానా. బాధితురాలకు 10 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించే విధంగా పొక్సో న్యాయమూర్తి రాజ్యలక్ష్మి తీర్పు వెల్లడించారు, గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామంలో 18.11.2020వ తేదీ మధ్యాహ్నం 12 గంటల సమయంలో తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లి ఉండగా బాలిక (5 సంవత్సరాలు) వారి ఇంటి వద్ద ఆడుకొంటుండగా నిందితుడు బాలికకు మాయమాటలు చెప్పి తన ఇంటిలోని పిలుచుకుని పోయి మానభంగం చేసినాడని,బాలిక తల్లి ఫిర్యాదు మేరకు గోరంట్ల సీఐ జే.జయా నాయక్ కేసు నమోదు చేసి అనంతరం అప్పటి అనంతపురం దిశ మహిళ డీఎస్పీ శ్రీనివాసులు, (ప్రస్తుత సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్పీ) కేసును దర్యాప్తు చేసి, దర్యాప్తు అనంతరం, ఫోక్సో కోర్టులో ఛార్జ్ షీట్ దాకాలు చేశారు. ఈ కేసులో జడ్జి రాజ్యలక్ష్మి), 10 మంది సాక్షులను విచారించి నేరం రుజువైనందున 12.11.24 తేదీన ముద్దాయికు జీవిత ఖైదు జైలు శిక్ష రూ.1000 జరిమానా విధించారు. బాధితురాలకు 10 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని జడ్జి ఆదేశించారు,ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసు వారి తరఫున ఈ కేసు ను స్పెషల్ పిపి ఈశ్వరమ్మ ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు, జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు గోరంట్ల సీఐ బోయ శేఖర్ పర్యవేక్షణలో కోర్టు లైజర్ ఆఫీసర్ ఏఎస్ఐ శ్రీనివాసులు,కోర్టు హెడ్ కానిస్టేబుల్ 1176 వి వి.నాయక్, కోర్టు కానిస్టేబుల్ .43, సుధాకర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి,లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి, నిందితుడికి శిక్ష పడేందుకు కృషి చేసిన ఇతర అధికారులను ఎస్పీ రత్న ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 13, నవంబర్ 2024

పందులను ఊరికి దూరంగా తరలించండి ..

విశాలాంధ్ర-చిలమత్తూరు: రూరల్: మండల పరిధిలోని దేమకేతేపల్లి పంచాయితీ గాద్రాళ్లపల్లి గ్రామ పుర వీధులలో పందులు స్వైర విహారం చేస్తున్నాయని ఆ గ్రామ ప్రజలు మంగళవారం డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పలుమార్లు పంచాయతీ సర్పంచ్ తిరుమలేష్ కు అధికారులకు విన్నవించిన చూసి చూడనట్లు వ్యవహరిస్తూ పట్టించుకోక పోవడంతో విసుగు చెందిన గ్రామ ప్రజలు మండల కేంద్రంలోని అధికారులకు విన్నవిస్తున్నామని తెలిపారు. ఆ పందులు గ్రామంలో స్వైర విహారంతో దుర్వాసన వెదజల్లుతున్నాయని, పలువురు రోగాల బారిన పడి ఉన్నారని, ముఖ్యముగా ఆ ప్రదేశాలలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, నివాస గృహాలు, ఉన్నాయి.. పలు రకాల ఇబ్బందులు పడుతున్నామని ఎన్నిసార్లు వారికి తెలియజేసినా పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు, అధికారులు వెంటనే స్పందించి పందులను గ్రామానికి దూరంగా తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంతమ్మ, శారదమ్మ, మమత, అశ్విని, రామాంజనమ్మ, వెంకట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా రోడ్ల మార్జిన్లు ఆక్రమణ....

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లలో రోడ్లు మార్జిన్లు కొందరికి ఆదాయ వనరుగా మారాయి. యథేచ్ఛగా ఆక్రమించి సొమ్ము చేసుకుంటున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు మిన్న కుండిపోతున్నారు. దీంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గూగూడు రోడ్డు సమీపంలో, కూతలేరు బ్రిడ్జి వద్ద, గాంధీ సర్కిల్ పాత పోలీస్ స్టేషన్ వరకు వివిధ ప్రాంతాలో రోడ్డులో ఇరువైపులా రోడ్డు మార్జిన్లను, అక్రమంగా దుకాణాలు నిర్మించి రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు అద్దెలకు ఇస్తున్నారు. దీనిని అడ్డుకోవలసిన అధికారులు చోద్యం చూస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి. క్రమక్రమంగా శాశ్వత కట్టడాలు నిర్మించి అద్దెలకు ఇస్తుంటారు. రోడ్డు మార్జిన్లలో కాస్త స్థలం కనిపించిందంటే రేకుల షెడ్, పందిరో, బంకు ఏర్పాటుచేసి స్థలాన్ని ఆక్రమిస్తారు. ఆర్టీసీ బస్టాండ్-మెయిన్ బజారుకు వెళ్ళే రోడ్డుకు ఇరువైపులా, రోడ్డు మార్జిన్లను, స్థలాలు ఆక్రమించుకుని టీస్టాల్స్, హోటల్స్ వంటివి ఏర్పాటు చేశారు. షాపులకు వచ్చే వారు రోడ్డుపైనే వాహనాలను నిలిపివేయడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతున్నది. ఇంత జరుగుతున్నా అధికారులు నుంచి ఎటువంటి చలనం లేకుండా పోయింది. రోడ్లకు ఇరు వైపులా ఆక్రమించుకుని పంచాయతీకి ఆదాయం లేకుండా ఆక్రమణలను ఏ విధంగా స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రయాణికులకు అనుకూలంగా బస్‌లు నడపండి...

విశాలాంధ్ర - అగళి : మడకశిర డిపో లో వివిధ మార్గల్లో తిరుగుతున్న బస్‌ల్లో ఆర్టీసికి మంచిగానే ఆదాయం సమాకురూతున్న వాటిని పక్కన పెట్టి వారికి అనుకూలంగా బస్ లను తిప్పుతుండడం పట్ల ఆర్‌టిసి గణనీయంగా ఆదాయం తగ్గుతుంది. మడకశిర డిపోకు చెందిన హిందూపురం నుంచి శిరకు నడుపుతున్న బస్ ప్రయాణికులకు అనుకూలంగా ఉండి ప్రతి రోజు ఆదాయం గణనీయంగా ఉన్నప్పటికీ డిపో అధికారులు ఆ బస్‌ను ఇష్టానుసారంగా రూట్‌లు వేళలు మార్చుతూ తిప్పుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు కలగడమే కాకుండా ఆర్‌టిసి ఆదాయం కోల్పోతుంది. ప్రయాణికులు ఆర్‌టీసీ సిబ్బంది పలానా సమయాల్లో పలానా మార్గంలో బస్ లను నడిపితే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని విన్నవిస్తున్న ఆదేమి పట్టనట్టుగా డిపో అధికారులు తరచూ బస్ రూట్‌లతోపాటు వేళల్లో మార్పు చేస్తుండడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పూట కర్ణాటక ప్రాంతం శిరలో బయలుదేరి అగళి రోళ్ల మీదుగా నడిపే బస్‌ను హిందూపురంకు నడపాలని ఎన్ని మార్లు విన్నవించిన సర్వసభ్య సమావేశాల్లో అధికారుల దృష్టి కి తీసుకెళ్లిన అదేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడు తున్నారు. హిందూపురం వాణిజ్య కేంద్రంగా ఉండడంతో అగళి రోళ్ల మండలాలకు చెందిన రైతులు వ్యాపారస్థులు విద్యార్థులు హిందూపురంకు వెళ్లాలంటే బస్ లు మారాల్సిన పరిస్థితి ఉందని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గగ్గోలు పెట్టుకొన్న అధికారుల్లో చలనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా డిపో అధికారులు చర్యలు తీసుకొని శిర బస్‌ను హిందూపురంకు నడపేలా చూడాలని ప్రయాణ *కులు కోరుతున్నారు.

నిమోనియాను పారదోలుదాం..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో ప్రపంచ నిమోనియాపై మంగళవారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. నిమోనియా లక్షణాలను త్వరగా గ్రహిద్దాం -పిల్లల బాల్యన్ని ఊపిరి పీల్చుకోనిద్దాం.. రోగక్రిములు ఊపిరితితుల్లోకి ప్రవేశించటం ద్వారా నిమోనియా వస్తుంది .నిమోనియా ఒక ప్రాణంతక వ్యాధి అన్నారు. దేశం లో 0-5 సంవత్సరాల పిల్లలు మరణానికి ఒక కారణం, కాబట్టి వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే ఆరోగ్య కేంద్రం కి తీసుకెళ్లాలని సూచించారు. నిమోనియా నుంచి సురక్షితంగా ఉండాలంటే, బిడ్డ శరీరాన్ని బట్టలతో కప్పి ఉంచాలని, చలికాలం వెచ్చదనం కోసం ఉన్ని దుస్తులు వేయాలని, ఇంట్లో పొగ లేకుండా చూసుకోవాలని, ఆహార పదార్థాలు ఎల్‌పిజి స్టవ్‌పై చేసుకోవాలని, తాగు నీటిని సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి నాగమణి ఆరోగ్య కార్యకర్తలు శశికళదేవి, రమాదేవి, గోవర్ధన్, అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, లక్ష్మి, నాగవేణి, ఆశ కార్యకర్తలు ఈరమ్మ, లక్ష్మిహరిత, లక్ష్మి ,గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు ఎన్నో కార్యక్రమాలు..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనము లో మంగళవారం మహిళా న్యాయ విద్యాలయ సదస్సు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తాడిపత్రి లాయర్లు శివరామకృష్ణ.కొండయ్య. ఎంపీడీవో వీరరాజు సీఐ ఈరన్న ఐసిడిఎస్ సిడిపిఓ సాజిదా బేగం సూపర్వైజర్ శంషాద్ బేగం ఆధ్వర్యంలో విధాన్‌సే సమాధానం మహిళా న్యాయ విద్యాల సదస్సు. జాతీయ మహిళా కమిషనర్ జాతీయ న్యాయ సేవ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అధికారులు వివరిస్తూ మహిళలకు రక్షణ కల్పించడానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తారని ఇందులో 100. 108. 1930.1906.101.104.112.181 తదితర ఫోన్ నంబర్లకు డయల్ చేయగానే వెంటనే దాని సంబంధించిన అధికారులు వెంటనే అమలు చేస్తారు. వీటిని అంగన్వాడి సిబ్బంది ప్రజలకుఅవగాహన కలిగించాలని ప్రతి ఒక్కరూ అత్యవసరముగా ఈ సేవలను వినియోగించుకోవాలని అధికారులు సమావేశం లో సూచించారు. అనంతరం ఈ సమావేశానికి వచ్చిన వారికి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గండికోట లక్ష్మణ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే వచ్చిన వారికి బ్యాగులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరరాజు. సీఐ ఈరన్న.ఐసిడిఎస్ సిడిపిఓ సాజిదా బేగం.లాయర్లు శివరామకృష్ణ.కొండయ్య.గోపాల్ రెడ్డి. ఐసిడిఎస్ సూపర్వైజర్ శంషాద్ బేగం తోపాటు గండికోట లక్ష్మణ్. రాజు, రంగస్వామి. అంగన్వాడి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

అన్ని శాఖలు భాగస్వామం కావాలి

విశాలాంధ్ర-నార్పల : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళ వారం ఎంపీడీవో గంగావతి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పంచాయితీ కార్య దర్శులకు గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈఓఆర్‌డి శైలజారాణి శిక్షకుడు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని గ్రామంలో చేపట్టవలసిన పనులు అభివృద్ధి కార్యక్రమాలు గురించి గ్రామస్థాయిలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా వ్యవహరించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. బుధవారం మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులకు కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో గంగావతి తెలిపారు. ఈ సమావేశంలో ఈవోఆర్‌డి శైలజారాణి మండల వైద్యులు ప్రవీణ్ కుమార్, మహేంద్ర మండల వెటర్నరీ డాక్టర్ గోవిందరాజులు, మండల వ్యవసాయ అధికారి చన్న వీరస్వామి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జనార్ధన్, ఎపీఎం తిప్పమ్మ, ఉపాధి హామీ ఏపీవోలు ఎర్రమ్మ, రమేష్, రామారావు, వివిధ శాఖల అధికారులు మహిళా సంఘాల యానిమేటర్లు



లీడర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

18న కనకదాసు జయంతికి తరలిరండి

విశాలాంధ్ర-కణేకల్లు: ఈనెల 18వ తేదీన సోమవారం రోజున జరిగే శ్రీ కనకదాసు 537 జయంతి వేడుకలు అనంతపురం జిల్లా కేంద్రం కేటీఆర్ ఫంక్షన్ హాల్ నందు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తున్నామని కురుభ సంఘం ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున పిలుపుమేరకు, కనేకల్ మండలంలోని భక్త కనకధాస కురుభల ఐక్యత మహాసభలకు తరలిరావాలని తెలిపారు. పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున పిలుపునిచ్చారు. కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య తదితరులు మంగళవారం కనేకల్ మండల కేంద్రం నందు కరపత్రాలను విడుదల చేసి కురుబ కులస్తులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున మాట్లాడుతూ కురుబ కులస్తులు విద్యావంతులై విద్యా ఉద్యోగ వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా బలపడి చైతన్యవంతులై రాజకీయంగా ఎదగాల్సిన సమయం

గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: గ్రామ స్వరాజ్ అభియాన్ కింద 2025-26 గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తాహసిల్దార్ మునివేలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని. గ్రామాల్లో చేపట్టిన పనులు అభివృద్ధి కార్యక్రమాల గురించి గ్రామస్థాయిలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. బుధవారం ఎంపీటీసీలు సర్పంచ్లకు కార్యదర్శిలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఈవోపీఆర్డి దాస్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు విడుదల చేస్తున్న నిధులను గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. పంచాయతీకి వచ్చి 15,14 ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి నిధులు ఖర్చు పెడు తున్నారు. పనులు వివరాలు, బిల్లులు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో రికార్డులలో పక్కగా పొందపరచాలన్నారు. ప్రతి గ్రామంలోనూ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి వెంకటరెడ్డి ,వ్యవసాయ అధికారి సాయికుమార్ ,ఉపాధి హామీ ఎపిఓ భాగ్య లక్ష్మి, వెలుగు ఏపిఎం రామకృష్ణ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంతకుమారి ,వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల లీడర్లు, యానిమేటర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

దేవాంగులకు ఆప్కో చైర్మన్ పదవి కేటాయించడం పట్ల హర్షం

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల నియామకంలో ఆప్కో చైర్మెన్ పదవి దేవాంగ కులానికి చెందిన సజ్జా హేమలతను నియమించడం పట్ల ఉరవకొండ నియోజకవర్గ దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంగళవారం స్థానిక దేవాంగ ఫంక్షన్ హాల్లో ఎర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో దేవాంగ సంఘం నేతలు చెంగలమహేశ్వర. నిమ్మల వెంకటరణ, ఎంసీ నాగభూషణం, మిడతలవిశ్వనాథ్, సాధువెంకటస్వామిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత అభివృద్ధికి చేయూత నివ్వాలని డిమాండ్ చేశారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయంలో విజయవంతంగా అమలు చేసిన నేతన్న నేస్తం పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నేత కార్మికుడికి ఏడాదికి రూ24వేలు ఆర్థిక సహాయంతో ఎంతో మేలు జరిగిందన్నారు. చేనేత ముడిసరుకుల పై జీఎస్టీను రద్దు చేసి ముడిసరుకులను సబ్సీడీతో అందించాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో అన్నీ కులాలకు కార్పోరేషన్లు ఎర్పాటు చేసిందని ఒక్క చేనేత కులాలకు కార్పోరేషన్ ఎర్పాటు చేయలేదని దీన్ని దృష్టిలో ఉంచుకోని దేవాంగ కార్పోరేషన్ ఎర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ శాఖ అధికారి కలిసిన టిడిపి నేత ఆకుల బాబు..

విశాలాంధ్ర-నార్పల : స్థానిక విద్యుత్ శాఖ ఎస్సీ కార్యాలయంలో ఎస్సీ సంపత్ కుమార్‌ను మంగళవారం టీడీపీ నాయకులు ఆకుల బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నార్పల మండలం లోని విద్యుత్ సమస్యలపై ఎస్సీతో చర్చించారు. నార్పలకు రెగ్యు లర్ ఏఈ లేక మండల రైతు లు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని వెంటనే నార్పలకు రెగ్యులర్ ఏఈని నియమించాలని నార్పల విద్యుత్ సబ్ జిల్లా ఎస్సీనీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు)కోరారు. ఆయనతో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ ..

విశాలాంధ్ర-ఉరవకొండ: పంచాయతీల వారీగా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని విడపనకల్లు మండల ఎంపీడీవో షకీలా బేగం తెలిపారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల మరియు గ్రామ స్థాయి అధికారులకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ2025-26 ఏడాదికి సంబంధించి పంచాయతీల సమగ్ర అభివృద్ధికి, మౌలిక వసతుల, ఉపాధి అవకాశాల కల్పనకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో భాస్కర్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మీద శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎం.పి.పి. రాధమ్మ ,ఎంపీడీవో గంగాధర్,ఈవోఆర్డీ నాగరాజు నాయక్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గుడిబండ పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కోర్సు డైరెక్టరుగా శిక్షకులుగా వ్యవహరించారు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని, గ్రామసభలు నిర్వహించి, అన్ని అనుబంధ శాఖల అధికారులు పూర్తిగా పాల్గొని, ప్రజలందరి భాగస్వామ్యంతో జి.పి.డి.పి తయారు చేయాలని శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. బుధవారం మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కోర్సు శిక్షణ తరగతి ఉంటుందని ప్రతి ఒక్కరు హాజరు అవ్వాలని తెలిపారు.

గోనుగుంట్ల సూర్యనారాయణ వివాహోత్సవం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలో గోనుగుంట్ల సూర్యనారాయణ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆయన అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నారాయణ, నారాయణ స్వామి, ల్యాబ్ నారాయణ స్వామి, బాల భాస్కర్, జయ కృష్ణ,లోకేష్ , రాఘవ, రామ్మోహన్ రామాంజి దిలీప్ నరేంద్ర,మూర్తి, లేపాక్షి,చలపతి సురేష్ రెడ్డి, నాగార్జున, చంద్ర వరదాపురం సూరి అభిమానులు పాల్గొన్నారు.

బాబా మందిరంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- పెనుకొండ : సత్యసాయి బాబా స్వామివారి పూర్వ విద్యార్థుల సహకారంతో పెనుకొండ హెచ్ఎంటి కాలనీలో ఉన్న బాబా వారి మందిరం నందు ప్రతి నెల 2వ మంగళవారం పుట్టపర్తి నుంచి వచ్చినటువంటి వైద్య బృందం వారు క్యాన్సర్, లివర్, కిడ్నీ, పక్షవాతం తదితర టవఓబాధలతోను, దీర్ఘకాలిక గాయాలతో ఉన్నవారికి ఉచితంగా చికిత్సల అందించి, ఉచిత మందులు ఇచ్చారు. అవసరమైన వారిని పుట్టపర్తి హాస్పిటల్ తీసుకొని వెళ్లి అక్కడ చికిత్స చేసి పంపుదురు పెనుకొండ చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ప్రజలు అందరు ఈ అవకాశాలు వినియోగించుకోవాలని కోరారు.

నాయి బ్రాహ్మణులకు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు నాయి బ్రాహ్మణులు మంగళవారం పత్రికా సమావేశం నిర్వహించారు. సవిత మహర్షి సంఘం అధ్యక్షుడు సంఘ సభ్యులుమాట్లాడుతూ, కడప జిల్లాలో డాక్టర్ జలాన్ భాష పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులను దూషించడం మంచి పద్ధతి కాదన్నారు. ఆయన తన వ్యాఖ్యలను వాట్సాప్ ద్వారా క్షమాపణ చెబితే కుదరదని బహిరంగంగా, తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని రాష్ట్రంలో ఉన్న నాయి బ్రాహ్మణులందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డాక్టర్ జిలాన్ భాష ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణులు నాగేంద్ర ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు, గౌరవ అధ్యక్షులు డిస్కో నాగరాజు, రమేష్ బాబు, సలహాదారులు ఎమ్మెస్. శ్రీధర్, ఎం ఆర్ రఘు, నాయి బ్రాహ్మణ పెద్దలు శాంతమూర్తి, శ్రీరాములు, ఎం శ్రీనివాసులు, మంజునాథ్, గాలపల్లి రామాంజి, శివ, శివరాజు, మూర్తి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-రాప్తాడు: ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు రాప్తాడు లైబ్రరీలో నిర్వహించనున్నామని లైబ్రేరియన్ వీరనారాయణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీన నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం, గ్రంథాలయ వారోత్సవ ప్రారంభ వేడుకలు, 15వ తేదీ పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత, 16వ తేదీ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ ఎస్.ఆర్ .రంగనాథన్, పాతూరి నాగభూషణం, ఐ.ఎస్.జి. వెంకటరమణయ్యలను స్మరించుకోవడం, 17వ తేదీ కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, 18వ తేదీన విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, క్విజ్ క్రీడా పోటీలు, 19వ తేదీన మహిళలకు వివిధ కార్యక్రమాల్లో పోటీలు, రంగవల్లులు, అల్లికలు, 20వ తేదీన డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం, గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

పంచాయతీ అభివృద్ధిపై శిక్షణ...

విశాలాంధ్ర-పామిడి : పామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో తేజోష్ణ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ 2025 26 అభివృద్ధి ప్రణాళిక నిమిత్తం మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు డిఎల్డీవో విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులను వెంటనే గుర్తించి నిర్వహించేలా చేపట్టాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వీఓ ప్రెసిడెంట్లు, ఈఓఆర్డీ విజయకుమార్ పాల్గొన్నారు.

ఆసుపత్రిలో సేవలు భేష్ -ఢిల్లీ వైద్య బృందం..

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు భేషుగ్గా ఉన్నాయని ఢిల్లీ వైద్య బృందం సభ్యులు టీబీ ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ డాక్టర్ సతీష్ షేర్, డాక్టర్ నీరద ప్రశంసించారు. సోమవారం రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రిలోని కాన్పుల గది, మందులు ఇచ్చు, సూదులు వేయు గది, ల్యాబరేటరీ, పేషంట్ల వార్డులను పరిశీలించారు. ఇన్ఫెక్షన్ సోకకుండా తీసుకున్న జాగ్రత్తలు 100 శాతం బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సందీప్, డాక్టర్ శివకృష్ణ, సూపర్వైజర్లు నరసింహ, అరుణ, ఫార్మసిస్టు మూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ బాబు, స్టాఫ్ నర్సు చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

టమోటా పంటకు వాతావరణ బీమా

విశాలాంధ్ర-తాడిపత్రి: అనంతపురం జిల్లాలో రబీ సీజన్లో సాగు చేసే టమోటా పంటకు వాతావరణ ఆధారిత బీమాను వర్తింపజేసినట్లు మండల ఉద్యాన అధికారి ఉమాదేవి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఉద్యాన అధికారి కార్యాలయంలో ఉద్యాన అధికారి ఉమాదేవి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రబీ సీజన్లో అక్టోబర్ 15వ తేదీ నుండి డిసెంబర్ 15వ తేదీ వరకు సాగు చేసిన పంటకు వాతావరణ పరిస్థితిల వల్ల నష్టం జరిగితే బీమా అందుతుందన్నారు. ఇందుకోసం జిల్లాకు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీని ఎంపిక చేసినట్లు వెల్లడించారు. టమోటా రైతులు ఎకరాకు 1600 రూపాయల చొప్పున ప్రీమియం చెల్లిస్తే పంట నష్టం జరిగినప్పుడు ఎకరాకు రూ. 32 వేల ప్రీమియం పొందవచ్చన్నారు. పిఎంఎఫ్బివై పోర్టల్ బీమా నందు మొబైల్ ద్వారా కూడా బీమా పొందవచ్చు అని చెప్పారు.

బీఎస్పీ గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జిగా బైనేని శ్రీనివాసరాజు

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ ప్రస్తుత జిల్లా ప్రధాన కార్యదర్శి బైనేని శ్రీనివాసరాజు ను గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జిగా తిరిగి 5వసారి ఎంపిక చేశారు. అధికారికంగా నియామకపు ఉత్తర్వులను అందజేసిన జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం కు ఇందుకు సహకరించిన జిల్లా ఉపాధ్యక్షులు ఎం వెంకటయ్య కు జిల్లా మాజీ అధ్యక్షులు ప్రస్తుత రాప్తాడు ఇంచార్జ్ తూర్పింటి ఓబులేసు గారికి, పార్టీ సీనియర్ నాయకులు బి వెంకట కొండయ్య, విజయ్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం కమిటీతోపాటు గుంతకల్లు, గుత్తి, పామిడి పట్టణ, మండల కమిటీలను రద్దు చేస్తూ త్వరలో కొత్త కమిటీలను వేసి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలియజేయడమైనది. ప్రస్తుతం జరుగుతున్న పార్టీ సభ్యత్వ కార్యక్రమం పూర్తి కాగానే గుంతకల్లు నియోజకవర్గం కమిటీలతోపాటు గుంతకల్లు, గుత్తి, పామిడి పట్టణ మండల కమిటీలను పూర్తి చేస్తామని, మీ మీ స్థాయిలో పదవిని ఆశించేవారు నియోజకవర్గ ఇన్చార్జి బైనేని శ్రీనివాస రాజుకు దరఖాస్తు సమర్పించు కోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

అభాగ్యులకు అక్కున చేర్చుకుంటున్న చెన్నకేశవ వృద్ధ ఆశ్రమం

విశాలాంధ్ర-నార్పల : మండల పరిధిలోని కూరగానిపల్లి గ్రామంలో వృద్ధులకు అభాగ్యులకు అక్కున చేర్చుకుంటున్నే మంచి జీవితాన్ని అందిస్తూనే బిడ్డగా సేవలు అందిస్తోంది. ఒక్క రూపాయి కూడా ఆశించకుండా నిస్వార్థంగా వృద్ధులకు అనాథలకు సేవ చేస్తూ ఈ ప్రాంతంలో నడిచే నిలువెత్తు దైవం ప్రతిరూపంగా చెన్న కేశవ అనాథ ఆశ్రమం నిర్వాహకురాలు స్రవంతి రెడ్డి నిలుస్తుంది.తాను ఏకాకి అయినా జగమంత కుటుంబం తనది అంటోంది. కొంతమంది జీవితాలలో పిల్లలతో పాటు జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న పలువురు వృద్ధులు తమ వృద్ధాప్యంలో కుటుంబ సభ్యులు నిర్లక్ష్యం చేయడంతో అనాథలుగా మిగులుతున్న సంఘటనలు లేకపోలేదు.నేటి ఆధునిక ప్రపంచంలో అందరూ ఉద్యోగాలు వ్యాపారాల వైపు కొనసాగుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తూ వాళ్ళను పాలన కనుమరుగవుతున్న సందర్భంలో ఇట్లా నిర్లక్ష్యానికి గురవుతున్న వృద్ధులను అనాథలను అక్కున చేర్చుకొని తనదైన శైలిలో మానవసేవే మాధవ సేవ అంటూ ముందుకు వెళుతుంది.కొద్దిరోజుల క్రితం శ్రీనివాస్‌రెడ్డి అనే వృద్ధుడు చనిపోవడంతో వారి బంధువులు సమాచారం ఇచ్చిన వారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఆ వృద్ధుడు అంతక్రియలు చెన్నకేశవ ఆశ్రమం వారే దగ్గరుండి చేశారు.

ముఖ్యమంత్రికి చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండల కేంద్రంలోని సంజీవ్ నగర్ కాలినలోని దళిత భ్యుదయమే లక్ష్యంగా బడ్జెట్లో ఎస్సీల సంక్షేమం కోసం రూ. 18,497 కోట్ల భారీగా నిధులను కేటాయించినందుకు జిల్లా ఎస్సీసెల్ అధికార ప్రతినిధి హనకనహల్ అంజిబాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గడిచిన ఐదేళ్ళలో దళితులకు ఇచ్చిన మాటతప్పి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి యావత్ దళితజాతిని నట్టేటముంచాడన్నారు. అభివృద్ధికి ఆమడదూరంలో ఉంచారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్‌రాజ్, బిటి రమేష్, చంద్రశేఖర్ గుప్తా, టౌన్ కన్వీనర్ అనిల్ చౌదరి, ముజ్జు, మాబుసాబ్, రమేష్,వెంకటేష్ చౌదరి, కలేకుర్తి మల్లి, బ్రహ్మసముద్రం శివరాజ్, వన్నూరు స్వామి, ప్రసాద్ తమ్మరాజు పాల్గొన్నారు.